# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది : 9 నవంబర్, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : రైతు రుణ మాఫీ 3వ విడత నిధులను వెంటనే రైతుల ఖాతాలకు జమ చేయాలని కోరుతూ...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ 3వ విడత నిధులను జూన్ 2017 నాటికి రైతులకు అందజేస్తామని వాగ్దానం చేసింది. పదే పదే తేదీలు మారుస్తూ నవంబరు వచ్చినా నిధులు విడుదల చేయలేదు. రుణ ఉపశమన పత్రాలు అందించినప్పటికీ బ్యాంకులు సిబ్బంది కొరత, ఆధార్ అనుసంధానం వంటి సాంకేతిక కారణాలు చూపుతూ నిధులు విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం రుణమాఫీ నిధులు విడుదల చేయకపోవడంతో పెట్టుబడుల కోసం రైతాంగం ప్రైవేటు అప్పులపై ఆధారపడాల్సి వచ్చింది. ప్రభుత్వం నిధుల విడుదలలో ప్రదర్శిస్తున్న అలసత్వం వలన రైతులు తెచ్చిన అప్పుపై వడ్డీల భారం రోజురోజుకూ పెరుగుతుంది. ఇది వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తుంది.

అర్హులుగా గుర్తించిన 36.72 లక్షల మందికిగాను 3600 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినా కేవలం 900 కోట్లు మాత్రమే విడుదల చేయడం వల్ల కొద్దిమంది ఖాతాలకే పరిమితం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన 3600 కోట్లు నిధులను వెంటనే విడుదల చేసి రైతాంగం ఖాతాలలో జమ చేస్తేనే వారికి ఆర్థిక వెసులుబాటు ఉంటుంది. అందువల్ల మీరు జోక్యం చేసుకుని 3వ విడత రుణమాఫీ సొమ్మును విడుదల చేయడం, రైతుల ఖాతాలకు వెంటనే జమ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి